

బతుకమ్మ చీరెలను అందజేస్తున్న జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

- సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుందాం
- బతుకమ్మ చీరెల పంపిణీలో జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి

కురవి, అక్టోబర్ 6: తెలంగాణ అస్థిత్వానికి బతుకమ్మ ప్రతీక అని, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడేందుకు బీఆర్‌ఎస్ ప్రత్యేక దృష్టి పెట్టిందని జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీబీనాయక్‌తండాలో సర్పంచ్ బోడ శ్రీనుతో కలిసి లబ్ధిదారులకు బతుకమ్మ చీరెలను అందించి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ విశిష్టతను దేశ విదేశాలకు తీసుకెళ్లారని తెలిపారు.

***మంత్రి సత్యవతి రాథోడ్‌కు రుణపడి ఉంటాం***

బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి అన్నారు. బీబీనాయక్‌తండా –చింతపల్లి –నక్కరాజుకుంట వరకు మంత్రి సత్యవతిరాథోడ్ కృషితో మంజూరైన రూ.రెండు కోట్ల బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. బీబీనాయక్ తండావాసుల ఎన్నో ఏండ్ల కళ నెరవేరుతుందన్నారు. రోడ్డు మంజూరుతో నాలుగు కిలోమీటర్ల దూరం కలిసి వస్తుందని, ప్రభుత్వానికి, మంత్రికి రుణపడి ఉంటామన్నారు. ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ బండి లక్ష్మారెడ్డి, ఐలి నరహరి, గుగులోత్ నెహ్రూ, జానీమియా, ఉపసర్పంచ్ భూక్యా బుజ్జి రవి, గ్రామ కార్యదర్శి డీ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు జాటోత్ వీరన్న, పార్వతి, పాండు, ఆశ వర్కర్లు బోడ పద్మ, బోడ సాలి, బుజ్జి, విజయ, కమలమ్మ, కమలిదేవి, సరోజ, బోడ పూల్‌సింగ్, పాకీరా, రవీందర్, మంగీలాల్, రాందాస్, నాగార్జున, బీ వీరన్న, బీ హన్మంతు, రాజు, వీరన్న, రాజేందర్, మావూలి, బీ సైదులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే రైతుల అభివృద్ధి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ పాలనలోనే రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని బీఆర్‌ఎస్ డివిజన్ యూత్ ఉపాధ్యక్షుడు మందుల రఘు అన్నారు. మండలంలోని రెడ్యాల ఆయకట్టు నుంచి జమాండ్లపల్లి కట్టు కాల్వ వరకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సీడీఎఫ్ నిధులు రూ.5 లక్షలు మంజూరు చేయగా, శుక్రవారం డీఈ కిశోర్‌తో కలిసి పనులను పరిశీలించి మాట్లాడారు. ఏళ్లుగా నడివాడ, జమాండ్లపల్లి రైతులు ఇబ్బందులు పడతున్నారని, వెంటనే ఎమ్మెల్యే స్పందించి రూ.5 లక్షలు మంజూరు చేయడంతో రైతుల సమస్య పరిష్కారమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నదని, అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలన్నారు.



కట్టు కాల్వ పనులను పరిశీలిస్తున్న రఘు, డీఈ కిశోర్

## ప్రమాదాల నివారణకే హెచ్చరిక బోర్డులు

గంగారం, అక్టోబర్ 6: ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని గూడూరు సీఐ ఫణిధర్ అన్నారు. శుక్రవారం కొత్తగూడ, గంగారం మండలాల్లోని వివిధ గ్రామాల్లో మూలమలుపులను గుర్తించి ఎస్పీ చంద్రమోహన్ ఆదేశాల మేరకు డీఎస్పీ సూచనల మేరకు పోలీస్ సిబ్బంది కోదండరామ సేవా కమిటీ సహకారంతో రూ.75వేలతో 32 రేడియం స్టిక్కర్ల హెచ్చరిక బోర్డులను సీఐ ఫణిధర్, ఏస్సైలు దిలీప్, నాగేశ్ ప్రారంభించారు. అనంతరం కోమట్లగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. అతి వేగం ప్రమాదకరమని, మద్యం తాగి వాహనం నడుపొద్దన్నారు. ప్రతి ఒక్కరికీ వాహన ధ్రువపత్రాలు కలిగి, హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలన్నారు. ప్రమాద సూచిక బోర్డులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కోదండరామ సేవా కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, సైప సురేశ్, కమిటీ సభ్యులు పల్లె సురేశ్, భరత్, గొగ్గల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సూచిక బోర్డులను ప్రారంభిస్తున్న సీఐ ఫణింధర్, సేవా కమిటీ సభ్యులు

# ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ

తొర్రూరు, అక్టోబర్ 6: బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు కానుకగా సారెలు అందిస్తున్నారని ఎంపీపీ తూర్పాటి చిన్నఅంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అనారు. మండలంలోని మాటేడు, వెలికట్ట, బోజ్యతండా జీపీ కార్యాలయంలో బతుకమ్మ చీరెలను మహిళలకు పంపిణీ చేసి మాట్లాడారు. బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ చీరెలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు వల్లపు శోభా యాకయ్య, పోసాని పుష్పలీల, మా లోత్ కాలూనాయక్, వెలికట్ట ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్దన్‌రాజు, ఉపసర్పంచ్‌లు దీకొండ యాకన్న, పినాకపాణి, గ్రామ కార్యదర్శులు నాగేశ్, ప్రభు, వార్డు సభ్యులు ఎం అశోక్, ఉప్పలయ్య, ఎం యాకన్న, స్థానికులు పీ రాములు, బీ యాకయ్య, కే రాములు, కొమురయ్య, బీ శీను, వెంకట్‌రెడ్డి, ఎం కోటిరామ్, యాకయ్య, వినయ్, శేఖర్, రాజు, పద్మ, రజిత, మంగ్లీ, రమేశ్, సుమన్ పాల్గొన్నారు.

***బతుకమ్మ చీరెల పంపిణీ***

నర్సింహులపేట: దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు అందిస్తున్నదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముంగిమడుగు, పెద్దనాగారం, గోపతండా, అజ్మీరతండా జీపీల పరిధిలో లబ్ధిదారులకు బతుకమ్మ చీరెలను ఆయన అందజేశారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు శంకర్, లక్ష్మి, నాయకీ, వెంకటేశ్వర్లు, యాదలక్ష్మి, హోలీ, సీతారాములు, వంశీనాయక్, లింగ్యానాయక్ ఉన్నారు.

గార్ల: మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ లబ్ధిదారులకు బతుకమ్మ చీరెలు అందజేశారు. ఈ కానుకతో ఆడబిడ్డలు పండుగ సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమా మహేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి పాల్గొన్నారు.

మరిపెడ : సీఎం కేసీఆర్ ఆడబిడ్డల ఆత్మ బంధువని 3వ వార్డు కౌన్సిలర్ మాచర్ల స్రవంతీ భద్రయ్య అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని కాలనీ వాసులకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రేఖ లలిత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడెంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అనుమాండ్ల రమణారెడ్డి, దాట్ల గ్రామంలో సర్పంచ్ కొమ్మినేని రవీందర్ మహిళలకు బతుకమ్మ చీరెలు అందజేశారు. సర్పంచులు నెహ్రూనాయక్, నరేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.



తొర్రూరు: మాటేడులో బతుకమ్మ చీరెలు అందజేస్తున్న ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్



దంతాలపల్లి: బీరిశెట్టిగూడెంలో చీరెలు అందజేస్తున్న రమణారెడ్డి



నర్సింహులపేట: బతుకమ్మ చీరెలు అందిస్తున్న శంకర్‌గౌడ్



గార్ల: మహిళలకు బతుకమ్మ చీరెలు అందజేస్తున్న సర్పంచ్ బన్సీలాల్



మరిపెడ: చీరెలు అందిస్తున్న కౌన్సిలర్ స్రవంతి

# డంపర్లతో రోడ్డు ధ్వంసం

- కల్వర్టులు, రహదారి పూర్తిగా దెబ్బ తిని ఇబ్బందిగా ప్రయాణం
- బాధితులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు

కేసముద్రం, అక్టోబర్ 6: మండలంలోని కల్వల గ్రామంలో ఆర్‌అండ్‌బీ రహదారి పూర్తిగా ధ్వంసమై ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు, రైతులు పేర్కొంటున్నారు. ఈ రోడ్డుపై గ్రామ శివారు ఎర్ర మట్టి గుట్ట మట్టిని కొన్ని రోజులుగా డంపర్ల ద్వారా తోలుతుండడంతో బీటీరోడ్డు పూర్తిగా ధ్వంసమైందని ఆరోపిస్తున్నారు. దీంతో శుక్రవారం డంపర్లను నిలిపివేసి రైతులు ఆందోళన చేశారు. మట్టిని తరలిస్తున్న డంపర్ల వల్ల కల్వర్టులు, రహదారి దెబ్బతిని ప్రయాణినికి తీవ్ర అవస్థలు పడుతున్నామని, అధికారులు స్పందించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, రైతులు కోరారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రైతులు గంట రామ్మోహన్‌రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, పెరటి వెంకట్రామ నర్సయ్య, గండి శ్రీనివాస్, దయ్యాల యాకన్న, మూల వెంకట్‌రెడ్డి, గంజి యాదవరెడ్డి, సామల రమేశ్, నూనవత్ శ్రీనివాస్, మామిడాల శ్రీనివాస్, మూల దామోదర్‌రెడ్డి, మామిడాల రామచంద్రు ఉన్నారు.



డంపర్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

# పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కేసముద్రం, అక్టోబర్ 6: పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ధన్నసరిలో శుక్రవారం జీవాల్లో వచ్చే గర్భకోశ వ్యాధులపై చికిత్స శిబిరం నిర్వహించారు. 67 పశువులకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నట్టలు, గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశువులకు వచ్చే వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి విజయ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రఘువీర్, గోపాల మిత్ర సుభాని, సుధాకర్, పశువైద్య సిబ్బంది, రైతులు ఉన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, పశు వైద్య సిబ్బంది

## ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ఆదాయం

నర్సింహులపేట, అక్టోబర్ 6: ఆయిల్‌పామ్ పంటను ఒకసారి సాగు చేస్తే 4వ సంవత్సరం నుంచి 25 ఏళ్ల వరకు రైతుకు స్థిరమైన ఆదాయం వస్తుందని తొర్రూరు డివిజన్ హెచ్‌వో సీహెచ్ రాకేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ఆయిల్‌పామ్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగులో తక్కువ పెట్టుబడి, దీర్ఘకాలిక మన్నిక గుణం కలిగి ఉంటుందని, చీడపీడల బెడద చాలా తక్కువగా ఉంటుందన్నారు. రైతుకు నెలనెలా స్థిరమైన ఆదాయాన్ని ఇవ్వడంతో ఒక రకమైన భరోసా ఉంటుందన్నారు. ఏడాదిలో రైతులకు సుమారుగా 7–8 నెలలపాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే ఈ పంటపై భారీగా సబ్సిడీతో రైతులను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఒక మొక్క పూర్తి ధర రూ.193 అయితే ప్రభుత్వం సబ్సిడీపై రూ.20కే అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సన్న చిన్నకారు రైతులకు 90 శాతం, ఎస్సీ,ఎస్టీ రైతులకు 100శాతం, ఐదు ఎకరాల పైబడిన పెద్ద రైతులకు 80 శాతం సబ్సిడీతో పంట సాగు చేసేలా సర్కారు ప్రోత్సహకాలు అందిస్తోందన్నారు. పంట నిర్వహణకు నాలుగేళ్లకు ఎకరానికి 16,800 ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఇస్తుందని తెలిపారు. ఏఈవో రామకృష్ణ, ఆయిల్‌ఫెడ్ ఆఫీసర్ రాములు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న రాకేశ్